# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :146 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: మంగళవారం 06-08-2024 | పేజీలు:4 వెల: 2.00


## జగన్ ప్రతిపక్ష హెూదా డిమాండ్‌పై మాజీ స్పీకర్ కీలక వ్యాఖ్యలు

అమరావతి,వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిపక్ష నేత హెూదా డిమాండ్‌పై మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ ప్రతిపక్షాన్ని గుర్తించి ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష సభ్యులు ఎంతమంది ఉన్నారన్నది ముఖ్యం కాదన్నారు. ప్రతిపక్షం ఉందా? లేదా? అన్నదే కీలకమని స్పష్టం చేశారు. ఇక్కడ న్యాయం జరగలేదు కాబట్టే జగన్ కోర్టుకు వెళ్లారని అన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని తమ్మినేని సీతారాం మండిపడ్డారు. వైసీపీ ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులను కూడా ధ్వంసం అందుబాటులో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. 55 రోజుల్లో చంద్రబాబు టీడీపీ పాలన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని అన్నారు. ఐదేళ్లలో 2.71 లక్షల కోట్ల నగదు నేరుగా పేదలకు తమ ప్రభుత్వం డీబీటీ ద్వారా అందించిందని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే సమయానికి రాష్ట్ర ఖజానాలో.8 వేల కోట్ల రూపాయ ప్రదర్శన. కానీ చంద్రబాబు ప్రజలను తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని

# దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగంపై సర్వత్రా నిరసనలు..



హైదరాబాద్ : షాద్‌నగర్ నగల దొంగతనం కేసులో దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. చోరీ కేసులో ఆరోపణలపై విచారణకు పిలిపించి రాత్రి 2గంటల వరకు దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి కొట్టారు. ఆమెతో పాటు ఆమె భర్తను, కొడుకును కూడా చితకబాదారు. వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటన సమాచారం తెలుసుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి పోలీసులపై సీరియస్ అయ్యారు. వెంటనే ఘటనతో సంబంధమున్న పోలీసులను హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేసి, విచారణ జరిపించాలని ఆదేశించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి ఏసీపీని విచారణకు ఆదేశించారు. షాద్‌నగర్ డీఐ రామిరెడ్డిని సైబరాబాద్ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. బాధిత మహిళకు అన్ని విధాల న్యాయం చేయాలని ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ల పరామర్శ

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతమ్ ఆదివారం బాధితురాలు సునీతను పరామర్శించారు. సంఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణ పూర్తయ్యాక, బాధ్యులైన పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

అధికార దుర్వినియోగం: హరీశ్ రావు

షాద్‌నగర్ దొంగతనం అంగీకరించాలంటూ దళిత మహిళ, ఆమె భర్తపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. పోలీసుల క్రూరత్వం, అధికార దుర్వినియోగం ప్రభుత్వ పాలనను ప్రతిబింబిస్తోందని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఇదేనా ఇందిరమ్మ పాలనా : కేటీఆర్

మాజీ మంత్రి, బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దళిత మహిళపై ఇంత దాష్టీకమా..? ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన?.. దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? మహిళా అని కూడా చూడకుండా ఇంత అమానవీయంగా ప్రవర్తిస్తారా అంటూ ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. దొంగతనం కేసులో కొడుకు ముందే తల్లిని చిత్ర హింసలు పెడతారా.. రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితి, అసలు ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోందని నిలదీశారు. నిక్కర్ తొడిగి, బూటు కాళ్లతో తన్నుటమా..! ఇంత కర్కశత్వమా సిగ్గు సిగ్గు అని దుయ్యబట్టారు. మహిళలంటే ఇంత చిన్న చూపా ఓ వైపు మహిళలపై అత్యాచారాలు, అవమానాలు మరోవైపు దాడులు, దాష్టీకాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. అలాగే యథా రాజా తథా ప్రజా అన్నట్లు ముఖ్యమంత్రే స్వయంగా ఆడబిడ్డలను అవమానిస్తుంటే.. పోలీసులు మాత్రం మేమేమీ తక్కువ అన్నట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఆడబిడ్డల ఉసురు ఈ ప్రభుత్వానికి మంచిది కాదని, వాళ్లను గౌరవించకపోయినా ఫర్వాలేదుగాని ఇలా దౌర్జన్యాలు మాత్రం చేయకండన్నారు. అలాగే షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసులు వ్యవహరించిన తీరును బీఆరెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని.. బాధిత మహిళలకు న్యాయం చేయాలని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు తప్పదు : కేటీఆర్

హైదరాబాద్ : పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని ప్రముఖ న్యాయ కోవిదులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు నిపుణులతోనూ ఇవాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది.ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించిన ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు చెట్పట్ ఆర్యమా సుందరం పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగానే అనర్హత వేటు విషయంలో సుదీర్ఘ నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ కాలం నాంచలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ముగ్గురు స్పీకర్‌లకు ఫిర్యాదు చేశారు, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం త్వరగా హైకోర్టు నిర్ణయం.సుప్రీంకోర్టు తీర్పుతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణుల సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు.నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహా పార్టీ నాయకులు ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గొడ్డు కారంతో భోజనం..

నిజామాబాద్ : బడి పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పేందుకు ఎంతో గొప్ప ఆలోచనతో అందించిందే మధ్యాహ్న భోజన పథకం. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సైతం సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. పౌష్టికాహారంతో విద్యార్థుల కడుపు నింపాల్సింది.. కారం నూనె మెతుకులు తినాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాఠశాలలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కారం లేని పప్పు వడ్డించారని పిల్లలు తినేందుకు ఇష్టపడకపోవడంతో.. పిల్లలందరికీ గొడ్డు కారం, నూనె పోసి భోజనం పెట్టారు. ఆ గొడ్డు కారంతో కూడిన అన్నం తిని పిల్లలు కడుపు నింపుకున్నారని కేటీఆర్ ప్రకటించారు. మన బడి పిల్లలకు అందాల్సిన ఆహారం ఇదేనా..? అని తెలంగాణ సీఎంవోను కేటీఆర్ ప్రశ్నించారు. పాఠశాల విద్యార్థుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కారణం లేకుండానే లేదు. ఇప్పుడు పిల్లలకు సరైన భోజనం దొరకడం లేదన్న వార్తలను చూస్తుంటే భయంకరంగా ఉంది. పాఠశాలలో పెడుతున్న భోజనంపై చాలా త్వరగా సమీక్షించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కేటీఆర్ అభ్యర్థించారు.

# గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం – పచ్చదనం..

పెద్దపల్లి,పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని పెద్దపల్లి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్ చౌరస్తా, మసీదు, జెండా, సివిల్ ఆసుపత్రి మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు అవగాహన ర్యాలీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ%ౌ% పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా ర్యాలీ చేపట్టామని తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల విద్యార్థులు, కళాకారులు, మెప్మా మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, వీరు ఇంటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతిరోజూ పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలన్నారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ అరుణశ్రీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు స్పీకర్, మంత్రి శంకుస్థాపన



వికారాబాద్, ఆగస్టు 5 : వికారాబాద్ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు రూ.60 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి రాళ్లచిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు 12 కోట్ల వ్యయంతో, వికారాబాద్ పట్టణ కేంద్రంలో 4 సూటెడ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.6 కోట్ల వ్యయంతో అదేవిధంగా మర్పల్లి నుండి కోట్ పల్లి వరకు వివిధ అనుసంధాన రోడ్ల నిర్మాణానికి రూ.42 కోట్ల వ్యయంతో నిర్మాణ పనుల శంకుస్థాపనలు చేశారు.ముందుగా జిల్లా పర్యటనకు విచ్చేసిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సభాపతి, మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ఈ వసంత నాయక్, ఇంచార్జ్ ఈఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్ బేగం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతలుగా కేసీఆర్,జగన్ ఫెయిల్..ఎందుకిలా?



హైదరాబాద్, వారిద్దరూ ఒకప్పుడు ముఖ్యమంత్రి హెూదాలో రాష్ట్రాలను ఏలారు. ఇద్దరూ రాజకీయంగా చరిష్మా ఉన్న నేతలే. ప్రజాభిమానాన్ని చూరగొన్న నేతలే. తమ ప్రచారంతో, మాటల వాగ్దాటితో జనాన్ని మెప్పించినవారే. ఒకరు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్..మరొకరు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేస్తే..జగన్ ఒక పర్యాయం సీఎంగా చేశారు. పరిస్థితులు ఇద్దరికీ అనుకూలించక అధికారం పోగొట్టుకున్నారు. కొత్త ప్రభుత్వాలు వచ్చి ఆరు నెలలు దాటింది. రెండు తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అయితే కేసీఆర్ కు ప్రతిపక్ష నాయకుడి హెూదా ఉంది. జగన్ కు మాత్రం ప్రతిపక్ష నేత హెూదా కూడా లేదు. అయినా శాసనసభలో జగన్ ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తాడని అంతా భావించారు.

గోల్డెన్ ఛాన్స్ మిస్

ఇటు కేసీఆర్ కూడా తనకి లభించిన బంగారు అవకాశాన్ని వృథా చేసుకున్నారు. ప్రతపక్ష నేతగా ప్రభుత్వాన్ని ఎండగట్టవలసిన సమయంలో గాయబ్ అయ్యారు. కేవలం ఏక్ దిన్ కా సుల్తాన్ మాదిరిగా ఒక్క రోజు మాత్రమే అసెంబ్లీకి మొహం చూపించి వెళ్లిపోయారు. సరిగ్గా బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నలు సంధించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ ఫెయిల్యూర్స్ పై నిలదీసే ప్రయత్నం కూడా చేయలేకపోయారు కేసీఆర్. చేతికి వచ్చిన అవకాశాన్ని వదులుకున్నట్లయింది. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయగలిగితేనే తర్వాత జరగబోయే ఎన్నికలలో ప్రజల మద్దతు ఉంటుంది. ఆ సంగతి సీనియర్ రాజకీయ మేధావి అయిన కేసీఆర్ తెలుసుకోలేకపోవడం శోచనీయం అంటున్నారు రాజకీయ పండితులు. రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు తీరుపై కేసీఆర్ నిలదీస్తారని భావించారు అంతా. సొంత పార్టీ నేతలే కేసీఆర్ తీరు చూసి మనస్తాపానికి గురవుతున్నారు. కనీసం పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచేందుకైనా కేసీఆర్ తన స్వరం పెంచితే బాగుండేదని అనుకుంటున్నారంతా. ఉద్యమం సమయంలో, ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలలో విపక్షాలపై విరుచుకుపడిన కేసీఆర్ లో ఆ సత్తా ఇప్పుడేమయిందని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు.

తీరు మారని జగన్

ఇక ఏపీలో జగన్ పరిస్థితి మరీ విచిత్రం ఏపీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు దానిని పక్కన పెట్టేసి ఢిల్లీలో టీడీపీ దాడులపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దాని వలన ఆయనకు ఏం ప్రయోజనం కలిగిందో ఆయనకే తెలియాలి అంటున్నారు రాజకీయ వర్గాలు. జగన్ కు ప్రతిపక్ష హెూదా లేకపోయినా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. అయినా అసెంబ్లీకి ఏదో చుట్టం చూపుగా వెళ్లి రావడం తప్ప ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేయడం లేదు. బయట ప్రశ్నించేదానికి, అసెంబ్లీలో ప్రశ్నించేదానికి చాలా తేడా ఉంటుంది. అసెంబ్లీలో నిలదీయడం అనేది అధికారికం అవుతుంది. బయట నిలదీయడం వ్యక్తిగతం అవుతుంది.

వచ్చే ఎన్నికలకైనా..

పదవిలో ఉన్నప్పుడు కేసీఆర్, జగన్ ఇద్దరు నేతలూ పార్టీ నేతలతో అంటీముట్టనట్లుగా ఉండేవారు. ఇప్పుడు కూడా అదే తరహా ధోరణితో ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైనా కిందిస్థాయి నేతల సూచనలు, సలహాలు స్వీకరిస్తూ ముందుకు వెళితే తప్ప ఇద్దరు నేతలకూ వేరే ప్రత్యామ్నాయం లేదు. ఇప్పటిదాకా ఇద్దరు నేతలూ ఇగోలకు పోయి అసెంబ్లీ సమావేశాలకు అంటీముట్టనట్లు ఉన్నారు. ఇక ముందు అసెంబ్లీ సమావేశాలకైనా పాలిత ప్రభుత్వాలను గట్టిగా నిలదీసేలా ప్రశ్నలు సంధిస్తూ..నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ..కార్యకర్తలు, కింది స్థాయి నేతల సూచనలు పాటిస్తూ ఉంటే తప్ప జనం ఆదరించరనే సంగతి మర్చిపోకూడదు. వచ్చే ఎన్నికలకు కనీసం ఇప్పటినుంచైనా చురుకుగా ఉండాలని వారి అభిమానులు కోరుకుంటున్నారు.

# పరిస్థితులు మారాయి.. మీరూ మారండి..

అమరావతి : రానున్న ఐదేళ్లలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలు, అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు సీఎం చంద్రబాబునాయుడు. సెప్టెంబర్ 20 నాటికి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని, దానికి కమిటై ఉన్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానమన్నారు. పరదాలు కట్టడం, చెట్లు నరకడాలు ఉండ కూడదన్నారు ముఖ్యమంత్రి. అమరావతిలో నేడు జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను అందర్నీ కంట్రోల్ చేస్తున్నానని అంటూ పరిపాలన అనేది సర్వీసు మూడ్‌లో ఉండాలని, అధికారాన్ని చెలాయించే పద్దతిలో ఉండడం సరికాదని సున్నితంగా హెచ్చరించారు. ఇన్నాళ్ల మారిదిగా రాజకీయాలు లేవని, ఇప్పుడు మారాయని గుర్తు చేశారు.1995 నాటి చంద్రబాబును చూస్తారని అంటున్నానని, మీరు ఇంకా ఆ స్పీడ్ రాలేదని చురకలు అంటించా రు ముఖ్యమంత్రి. త్వరలో ఆకస్మిక తనిఖీలకు తాను వస్తానని చెప్పకనే చెప్పారు. ఆనాడు.. మంత్రులు, అధికారులు పరిగెత్తారు.. పరిగెత్తించామన్నారు. మేం పని చేస్తామని, మీతో పని చేయిస్తామన్నారు. విజన్ 2020ని ఆనాడు చాలామంది ఎగతాళి చేశారని, ఇప్పుడు విజన్ 2047 టార్గెట్ అని గుర్తుచేశారు.ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విష ప్రచారం చేస్తున్నవారికి కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 36 మందిని చంపేశారని ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారని దుయ్యబట్టారు. ఆ పేర్లు అడిగితే ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో భట్టిప్రోలు వ్యవహారాన్ని వివరించారు. ఇలాంటి విషయాలపై రైట్ టైమ్‌లో చెప్పకపోతే ఫేక్ వ్యక్తులు సోషల్‌మీడియాలో ఇష్టానుసారంగా బురద జల్లే అవకాశం ఉందన్నారు.ప్రతీ విషయాన్ని హ్యూమన్ యాంగిల్‌లో చూస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు సీఎం . వల్గర్ లాంగ్వేజ్ వాడడం, అధికారం ఉందని పెత్తందారిగా వ్యవహరించడం ఉండకూదన్నారు. ప్రతి నెలా ఒకటిన 'పేదల సేవలో' పేరుతో కొత్త కార్యక్రమం చేస్తున్నామన్నారు. మనందరం ప్రజల కష్టాలు తెలుసుకుని, పేదరికం లేని సమాజం కోసం పని చేయాలన్నారు."మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు.ఆ పరిస్థితిని నుంచి అందరు బయటపడి కొత్త దనంతో మెరుగైన ఫలితాలను అందించాలి" అని కలెక్టర్ల్ కు పిలుపు ఇచ్చారు..ఇక ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు.




## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఎల్లుండికి వాయిదా పడింది. నేడు విచారణ ప్రారంభమైన వెంటనే సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేనందున మరో రోజుకు విచారణ వాయిదా వేయాలని కవిత తరఫు లాయర్ కోరారు.దీంతో కోర్టు తదుపరి విచారణను ఈ నెల 7కు వాయిదా వేసింది. మరోవైపు తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితను రేపు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు నేడు కలవనున్నారు.

## సంపాదకీయం

**మంగళవారం 06-08-2024**

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్ధంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కోట్లో దోపిడీని అరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్క పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలను ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంటకు పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్ కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందని ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్ల బిగింపు రైతులకు అకౌంటబిలిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబించాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఈ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యం లో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కావాలో వారినుంచి సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాలు సమాచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్‌ఇంతకంటే మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# పార్లమెంటు ప్రమాణాలపై బిజెపి వేటు

న్యూఢిల్లీ,పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన మంత్రులు, బిజెపి నేతల అసహనం అడుగడుగునా తాండవించడం ఆశ్చర్యం కలిగించలేదు. మూడు ఎన్నికల్లో తొలిసారిగా బిజెపి అధికారం కోల్పోయింది, ఎన్‌డిఎ లోని ఇతర పార్టీలపై ఆధారపడవలసి రావడం భరించలేనిదిగా వున్నట్టు స్పష్టమైంది. గత రెండు పర్యాయాలకు భిన్నంగా ఈసారి కాంగ్రెస్ బలం పెంచుకుని అధికార ప్రతిపక్షంగా ఆవిర్భవించడం, రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత హెూదా పొందడం మరింత దుర్భరంగా తయారైంది బిజెపికి. ఆయన కూడా ఇందుకు తగినట్టే నిశిత విమర్శలు, విసుర్లతో బిజెపిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. హిందూత్వ రాజకీయాలపై లోతైన చర్చకు దారితీసిన తీరు గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్నాం. అయితే రాజకీయ ప్రమాణాలతో రాజ్యాంగ నిబంధనల నిమిత్తం లేని ఉక్రోషంతో రెచ్చిపోయిన బిజెపి సభ్యులు, మంత్రులు ప్రతిపక్షాలపై రాహుల్ గాంధీపై రాష్ట్ర ప్రభుత్వాలపై ఇష్టానుసారం దాడి చేశారు. ఈ దాడి అనేక సందర్భాల్లో వికృతంగా తయారైంది. జుగుప్సగొల్పే భాష, చవకబారు ప్రయోగాలు, చులకన చేసే మాటలూ సభ గౌరవానికి మచ్చ తెచ్చే స్థాయికి చేరాయి. ఎన్‌డిఎ ఆటగాళ్లలో ఒకరిద్దరు తప్ప ఇతరులు ఈ వ్యవహారంలో పాల్గొనలేదుగాని వద్దని చెప్పే ప్రయత్నం కూడా చేయలేదు. పైగా వీలు చిక్కితే కేంద్రాన్ని, మోడీని పొగిడే ప్రయత్నం చేశారు. ఏతావాతా లోక్‌సభ సమావేశాలు మొత్తం రసాభాసగా మారాయి. దీనికి తగినట్టే చివరి రోజుల్లో నూతన పార్లమెంటు భవనం లీకవడం, మరో రోజు నిజంగానే బురద నీరు కూడా రావడం ఆసక్తి కలిగించే పరిణామం. ఆర్భాటంగా కట్టిన నూతన భవనంలో ఇదేలా జరిగిందనే సమీక్ష లేకపోగా కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన విషాదాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చి విషం కక్కే ప్రయత్నం వెగటు చేసింది. తన విమర్శలు తట్టుకోలేక ఇ.డి.తో దాడులు చేయాలని పథకాలు వేస్తున్నట్లు తెలిసిందని రాహుల్ గాంధీ చివరి రోజున వెల్లడించడంతో ఇది కక్ష సాధింపు పర్వంలోకి ప్రవేశించింది.

### చక్రవ్యూహం వర్సెస్ వక్రవ్యూహం

మోడీ పాలనలో దేశం చక్రవ్యూహం (పద్మవ్యూహం)లో చిక్కుకుందని మధ్యతరగతి ఆశలను నిర్మలా సీతారామన్ వమ్ము రాహుల్ సోదాహరణంగా ప్రసంగించారు. మోడీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ అనే ఆరుగురు మాత్రమే దేశాన్ని ఏలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంబానీ అదానీల పేరు ప్రస్తావించడంపై స్పీకర్ అభ్యంతరం పెట్టగా E1 E2 అంటానని రాహుల్ చమత్కారం చేశారు! బడ్జెట్ ప్రక్రియ మొదలైన రోజున హల్వా చేయడం పరిపాటి. కాగా ఈ కార్యక్రమంలో కులాల వారెవరూ లేరని కూడా ఆయన అనుకూలంగా. స్పీకర్‌తో సహా అనేక అభ్యంతరాలు చెబుతున్నా అడ్డు తగులుతున్నా రాహుల్ వెనక్కు తగ్గకుండా ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ చక్రహం అనే మాట, ఆయన లేవనెత్తిన ఇతర అంశాలు ప్రజలను విస్తారంగా ఆకర్షించాయి. సరిగ్గా ఈ కారణం వల్లనే అవి పాలక పక్షానికి కంటగింపుగానూ మారాయి. నిజానికి ఆయన మాట్లాడుతున్నప్పుడే ఆర్థిక మంత్రి రెండు చేతులతో మొహాన్ని కప్పుకోవడం ద్వారా తన వ్యతిరేకతను, అపహాస్యాన్ని ప్రదర్శించారు. మంత్రి రక్షణ రాజ్‌నాథ్ సింగ్‌తో సహా మధ్యలో అభ్యంతరాలు చెప్పే ప్రయత్నం చేశారు. వీటన్నిటినీ తట్టుకుంటూనే ఆయన అనుకున్న విధంగా ప్రసంగాన్ని కొనసాగించాలి గారు. ఆ తర్వాత తమ వంతు వచ్చినప్పుడు బిజెపి సభ్యులు కనీస విలువలు పాటించకుండా దండయాత్ర చేశారు. రాజకీయంగా గతంలో ఎవరూ ఉపయోగించని మాటలదాడి చేశారు.రాహుల్ వెనకబడిన కులాల గురించి, జనగణనకు నిరాకరించడం ద్వారా వారికి అన్యాయం చేయడం గురించి మాట్లాడారు. కేంద్రమంత్రిగా వుండి నోటి జాడ్యంతో ఈసారి మాజీగా మిగిలిన అనురాగ్ ఠాకూర్ అధినేత మెప్పు కోసం దీన్ని దాడికి లక్ష్యంగా చేసుకున్నారు. ఆ ఎవరైనా తనను తానే మర్చిపోయి ఇష్టానుసారం నోరు పారేసుకున్నారు. తన కులమే తెలియని వారు హిందువులా అంటూ ఆక్షేపించారు. రాహుల్ తాత ఫిరోజ్, నానమ్మ ఇందిరా గాంధీ, తల్లి సోనియాల నేపథ్యాలను ప్రశ్నించారు. దీంతో సభలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. మీరు కులం పేరుతో నన్ను అవమానించవచ్చు. కానీ నేను కింది వర్గాల కోసం పోరాడుతూనే ఉంటానని రాహుల్ బదులిచ్చారు. అయినా తర్వాత ఇతర బిజెపి నేతలు కూడా అనురాగ్ ఠాకూర్‌కు వంత పాడారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఇదే వాదన చేస్తూ కాంగ్రెస్ కులం పేరుతో దేశాన్ని విభజించాలని కుట్ర పన్నుతున్నదనీ, అఖిలేష్ యాదవ్ కూడా వత్తాసునిచ్చారని. వీధుల్లోంచి పార్లమెంటు హింసను తీసుకొచ్చే పథకంలోకి పన్నిన. ఇదే కోవలో ఇంకా చాలా మంది మంత్రులు ఎంపీలు సభలోనూ బయట వ్యాఖ్యలలోనూ కులాల గురించి మాట్లాడితే తప్పేంటని ఎదురు దాడి చేశారు. ఇక్కడ సమస్య ఒక కుటుంబం గురించో వ్యక్తి గురించో కాదు. మత రాజకీయాలతో దేశంలో అసహన వాతావరణం సృష్టించిన పాలక పార్టీ కులగణనను వ్యతిరేకించడం కోసం కులం రచ్చ చేయడమే ఇక్కడ విపరీతం.

### మోడీ వత్తాసు, కంగనా పైత్యం సమీక్ష

మీడియాలోనూ రాజకీయ వర్గాలలోనూ తీవ్ర నిరసన విమర్శలు వచ్చాక కూడా కళ్లు తెరవకపోగా బిజెపి అగ్ర నాయకత్వమే అనురాగ్ ఠాకూర్‌కు అండగా నిలిచింది. స్వయంగా ప్రధాని మోడీ ఆయన ప్రసంగాన్ని ఆకాశానికెత్తారు.



ప్రత్యర్థుల వాదనలను తిప్పికొట్టడం కోసం ఎలామాట్లాడాలో తెలియాలంటే అనురాగ్ ప్రసంగాన్ని పూర్తిగా అలకించాలని. ఇక్కడో కొసమెరుపు. సభ ప్రమాణాలకు విరుద్ధంగా వుందని అనురాగ్ ఠాకూర్ ప్రసంగంలో వాక్యాలను స్పీకర్ ఓం బిర్లా తొలగించారు. కానీ మోడీ ఎక్స్‌లో ఆయన పూర్తి ప్రసంగాన్ని పొందుతూ దాన్ని చదవాలని సలహా ఇచ్చారు. గతంలో వచ్చిన రూలింగ్‌లు, తీర్పుల ప్రకారం ఒకసారి సభ రికార్డుల నుంచి తొలగించిన భాగాలను ప్రచురించడం ప్రసారం చేయడం తప్పు. శిక్షార్హం. అందుకే ప్రతిపక్షాలు ప్రధానిపై సభా హక్కుల నోటీసు ఇవ్వాల్సి వచ్చింది. నిజానికి గతంలోనూ స్మృతి ఇరానీ వంటి వారి విషయంలో దుబారా మాటలను అడ్డుకోకపోగా మరింత రెచ్చగొట్టడం చూశాం, ఆ కోవకే చెందిన నటి, నూతన సభ్యురాలు కంగనా రనౌత్ మరో అడుగు ముందుకేసి రాహుల్‌పై వ్యక్తిగత దాడికి దిగారు.


### కేరళపై దాడి

రాష్ట్రాలలో ప్రకృతి వైపరీత్యాల మీద కూడా ఇదే దిగజారి మాట్టాడటంలో బిజెపి కొత్త రికార్డు సృష్టించింది. కేరళలోని వయనాడ్‌లో భయంకర స్థాయిలో కొండచరియలు విరిగిపడి మూడు వందల మంది వరకు మరణిస్తే బిజెపి ప్రభుత్వం నెంబర్ 2, హెూం మంత్రి అమిత్ షా కు అక్కడ రాజకీయమే ముఖ్యమైంది. కొద్ది మాటలు సంతాపంతో మాట్లాడి ఆ వెంటనే పినరయి విజయన్ ప్రభుత్వంపై దాడి చేశారు. కేంద్రం ముందస్తు హెచ్చరికలు పంపినా రాష్ట్రం స్పందించలేదని నింద వేశారు. తాము ప్రకృతి ఉత్పాతాల రక్షణను పంపించామన్నారు. కానీ అవతలి వైపున మాట్లాడిన ముఖ్యమంత్రి విజయన్ ఇవన్నీ అవాస్తవాలని సోదాహరణంగా తేల్చేశారు. సాదాసీదా హెచ్చరికలు తప్ప అసాధారణ నష్టం జరగబోతుందన్న స్థాయిలో ఒక్కటి కూడా రాకపోవడంతో. కొండచరియలు విరిగి ముప్పు వాటిల్లే తీవ్ర హెచ్చరిక సంకేతాలు వచ్చేవని వాటి వివరాలను కూడా పొందుపరిచారు (ఆ వివరాలు మీడియాలో వచ్చాయి). ప్రదర్శనను కూడా తమ అభ్యర్థనపై పంపారే గానీ కేంద్రం చొరవతో ఉండదని. అయితే ఈ సమయంలో సహాయక చర్యలు తప్ప రాజకీయ వివాదాలు సాగించాల్సిన అవసరం లేదని విజయన్ హుందాగా ప్రకటించారు. కోవిడ్ సమయంలో కేరళ ఆదర్శంగా స్పందించిందని మోడీతో సహా దేశమంతా అభినందించడం ఇక్కడ గుర్తుకు వస్తుంది. ఈ కాలంలో పరిస్థితి ఎలా మారిందో ఈ ఒక్క ఉదాహరణతో స్పష్టమవుతుంది.

### హక్కుల తీర్మానాలు

పార్లమెంటు నూతన భవనం లీకేజీ ఘటనలో అందుకు పూర్తి భిన్నంగా కేంద్రం వ్యవహరించడం ఆసక్తికరం. న్యూ విస్తా పేరుతో హడావుడిగా ఏకపక్షంగా నూతన పార్లమెంటు భవనాలు నిర్మించి మోడీనే వ్యక్తిగతంగా ప్రారంభించడం రాష్ట్రపతిని కూడా ఆహ్వానించకపోవడం తీవ్ర విమర్శకు కారణమైంది. ఇంతలోనే ఆ భవనాలు లీకేజీ కావడం ఎవరైనా ఊహించగలరా? అదేం సమస్య కానట్టు డోమ్ గ్లాసులు అతుకు పెట్టడానికి వాడిన పదార్థంవల్ల లీకేజీ పేరు పెట్టారు. ఏదైనా ముందుగా పసిగట్టలేదు కదా? తగు జాగ్రత్తలు తీసుకోలేదు కదా? దీన్ని సమర్థించుకోలేక సతమతమవుతుండగానే పార్లమెంటు ప్రాంగణంలోకి వర్షపు నీరు భారీ ఎత్తున పారడం మొదలెట్టింది. కేరళ చాలా చిన్న రాష్ట్రం. జనసాంద్రత అత్యధికం. భిన్న ప్రకృతి నేపథ్యాలు, పర్యావరణ పరిస్థితులు. పేదరికం. అలాంటి చోట అనూహ్యమైన స్థాయిలో వర్షం, కుంభవృష్టితో కొండ చరియలు విరిగిపడితే రాష్ట్ర ప్రభుత్వ మహాపరాధమట. దేశ రాజధానిలో పూర్తిగా తమ కనుసన్నలలో నిన్న మొన్న కట్టిన పార్లమెంటు సౌధంలో నీళ్లు పారితే బాధ్యత లేదట. ద్వంద్వ ప్రమాణాలకు ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? బాధిత రాష్ట్రాన్ని ఆదుకునే బదులు మరో రెండు వేసే మోడీత్వ వ్యూహాలను ఏమంటాం? లోక్‌సభతో పాటు రాజ్యసభలోనూ ఇదే విధమైన విడ్డూరాలు చాలా జరిగాయి. స్వయంగా చైర్మన్‌గా దాన్ని నిర్వహించే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆరెస్సెస్ దేశభక్తి కీర్తనలు ఆలపించడం, అయినదానికి కాని ప్రతిపక్షాలపై దాడి చేయడం అందులో భాగమే. హెూం మంత్రి అమిత్ ఇచ్చిన షా కేరళ ప్రమాదంపై సభను తప్పు దోవ పట్టించే సమాచారం కోసం వామపక్ష ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌కు హక్కుల నోటీసు ఇచ్చారు. ఎల్ 1 మోడీకి ఎల్ 2 అమిత్ షాకు కూడా హక్కుల నోటీసు ఇవ్వవలసిన పరిస్థితి గమనించే పార్లమెంటు తీరు ఒక్క దెబ్బతో తెలిసిపోతుంది. తెలుగు ఎంపీలు మాత్రం వీటిని పెద్దగా పట్టించుకోకుండా ప్రాంతీయ పార్టీలుగా తమ వివాదంలో మునిగి తేలడం కొసమెరుపు.

# ఇజ్రాయెల్‌పై రేపోమాపో దాడికి సిద్ధమవుతున్న ఇరాన్!



టెల్ అవీవ్: హమాస్ నేత ఇస్మాయిల్ హనియే హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్, లెబనాన్, గాజా, యమెన్‌లోని దాని మిత్రపక్షాలు భావిస్తున్నాయా? సోమవారం ఉదయం నుంచే ఇజ్రాయెల్‌పై బాంబుల మోత మోగనున్నదా? అంటే.. అవుననే అంటున్నాయి ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వార్తలు. ఇదే జరిగితే ప్రస్తుతం గాజాలోని హమాస్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం పరిధి విస్తరించే ప్రమాదం ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా సీనియర్ రక్షణశాఖ అధికారి జనరల్ మైఖేల్ కురిల్లా టెల్ అవీవ్‌కు చేరుకోవడం మధ్య ఆసియా సంక్షోభం విస్తరించబోతున్నదనేందుకు సంకేతాలుగా భావిస్తున్నారు. సోమవారం లోపే ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేసే అవకాశాలు ఉన్నాయని అనుమానిస్తున్నట్టు ముగ్గురు అమెరికన్, ఇజ్రాయెల్ అధికారులు అమెరికా మీడియా సంస్థ ఎక్సియోస్‌కు తెలిపారు. ఇటీవల హమాస్ నేత హనియే లేదా హిజ్బొల్లా మిలిటరీ కమాండర్ ఫాయద్ షుకుర్ హత్యలు రోజు వ్యవధిలో చోటు చేసుకున్నాయి. వాటికి తమదే బాధ్యతని ఇజ్రాయెల్ ప్రకటించుకోకున్నా.. ఇరాన్, దాని మిత్రపక్ష సంస్థలు ఇజ్రాయెల్‌నే అనుమానిస్తున్నాయి. ఏప్రిల్ 13 దాడుల తరహాలోనే ఇరాన్ ప్రతికార చర్యలు ఉండొచ్చని అమెరికా సీనియర్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రతీకార చర్యల పరిధి మరింత విస్తృతంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు. లెబనాన్‌లోని హెజ్బొల్లా వంటి సంస్థలు కూడా వీటిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నారు. 50 కత్యుషా రాకెట్లను హెజ్బొల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై ఆదివారం ప్రయోగించింది. వాటిలో చాలామటుకు ఇజ్రాయెల్ డూమ్ వ్యవస్థ తిప్పికొట్టినా.. బెయిట్ హిలెల్ ప్రాంతంలో కొంత ప్రభావం కనిపించిదని సమాచారం. మధ్య ఆసియా పర్యటన సందర్భంగా జోర్డాన్ తదితర గల్ఫ్ దేశాలను జనరల్ కురిల్లా (%+వఅ ఖబతీఅశ్రీశ్రీఖ%) సందర్శిస్తారని తెలుస్తున్నది. ఏప్రిల్ 13 నాటి ఇరాన్ దాడిలో క్షిపణులను మధ్యలోనే అడ్డుకోవడంలో జోర్డాన్ కీలక పాత్ర పోషించింది. తమ గగనతలం నుంచి ఇజ్రాయెల్ వైపు దూసుకుపోతున్న డ్రోన్లను (%×తీఖఅఖుఅ ఎతీశీఅవం%) కూల్చివేసింది. ఇరాన్ డ్రోన్లను అడ్డుకునేందుకు ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ విమానాలు తమ వైమానిక స్థావరాలు వాడుకునేందుకు కూడా జోర్డాన్ అనుమతి ఇచ్చింది. ఇప్పటికే అమెరికా తన దళాలు, యుద్ధ విమానాలు, యద్ధ నౌకలను సమీప ప్రాంతాల్లో మోహరిస్తున్నది. ఇరాన్ ఒకవేళ ఇజ్రాయెల్‌పై దాడులకు సిద్ధపడితే ప్రతిఘటించే ఉద్దేశంతోనే వీటిని సిద్ధం చేశారని తెలుస్తున్నది. అయితే.. ఇరాన్, దాని మిత్రపక్ష సంస్థలు భవిష్యత్తు యుద్ధ ప్రణాళికపై ఇంకా చర్చలు కొనసాగిస్తూనే ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌లోని లోపలి ప్రాంతాల్లో, పౌర ఆవాస ప్రాంతాల్లో సైతం హెజ్బొల్లా దాడులు చేస్తుందని తాము భావిస్తున్నట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో లిఖితపూర్వక

# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

న్యూఢిల్లీ,ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం

ఏలూరు, జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి గహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులపై కలెక్టరేట్ నుంచి మండల స్థాయి గృహ నిర్మాణ శాఖ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ, గ్రామీణ పథకాల కింద లక్షా 3 వేల 264 ఇళ్లను పేదలకు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో 36,480 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. 45,703 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇంకా 21,806 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. పేదల గృహ నిర్మాణ పనుల ప్రగతిపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తున్న దృష్ట్యా, వీటి నిర్మాణ పనులు వేగవంతం చేసి, వంద రోజుల్లో లక్ష్యాలను పూర్తిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా వ్యాప్తంగా రోజుకు 337 ఇళ్లకు సంబంధించి ప్రస్తుతం ఉన్న దశ నుండి తదుపరి దశకు తీసుకువెళ్లాలని తెలిపారు. అదేవిధంగా రోజుకు 41 ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేలా మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందన్నారు. మండల స్థాయి గృహ నిర్మాణ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాల్సిందేనన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిని తాను ప్రతిరోజూ సమీక్షిస్తానని, లక్ష్య సాధనలో వెనుకబడిన అధికారులు, సిబ్బందిపై చర్యలుంటాయని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, ఇఇలు జి.రామకృష్ణ, డి.రమాకాంత్, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రజల విలవిల..

రాజమహేంద్రవరం, ఏటా గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో లంకగ్రామాలు విలవిల్లాడు తున్నాయి. గతేడాది ఇలాంటి ఉపద్రవమే వచ్చినా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదు. నాలుగైదు రోజులుగా కోనసీమ జిల్లాలోని లంకలు వరద నీటిలో నానుతున్నాయి. ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజీ నుంచి నీరు దిగువకు వదలడంతో వైనతేయ, వశిష్ట, వృద్ధ గౌతమి నదులు ఉప్పొంగి ప్రవహిస్తుంటాయి. కోనసీమ జిల్లాలో తొమ్మిది మండల్లాలోని 30 గ్రామాలపై వరద ప్రభావం తీవ్రంగా పడుతోంది. ఆయా లంక గ్రామాల్లో నివసించే వేలాది కుటుంబాలు ప్రతియేటా వరదల సమయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. వరదల్లో ప్రాణాలు కోల్పోవడమే గాకుండా, సర్వం కోల్పోయి, కట్టుబట్టలతో బయటపడుతున్నారు. ఇలాంటి వారికి ఏటా కలుగుతున్న సమస్యలపై ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదు. వరద బారిన పడ్డవారు జీవనం కోసం పట్టణ కేంద్రాల్లో కూలి పనులు, వివిధ వృత్తులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. చాలామంది గ్రామాల నుంచి బయటకు వెళ్లే పరిస్థితులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెనలు నిర్మించడం ద్వారా కొంత ఊరట లభించే అవకాశాలు ఉన్నా... దశాబ్దాల కాలంగా వీటి నిర్మాణ హామీ కాగితాలకే పరిమితమైంది. దీంతో, ఏటా ముంపు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పి.గన్నవరం మండలంలో బూరుగులంక, అరిగెలవారి పాలెం, గంటి పెదపూడి లంక, కనకాయలంక, జొన్నలంక, కె.ఏనుగుపల్లి, ఏనుగుపల్లి లంక, కండాలపాలెం, నాగుల్లంక, శివాయలంక, కాట్రగడ్డ, కె.ముంజవరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి, పెదపట్నం, పెదపట్నం లంక, దొడ్డవరం, పాశర్లపూడి, పాశర్లపూడి బాడవ గ్రామాలు, అప్పనపల్లి కాజ్‌వేపైకి వరద పోటెత్తినప్పుడు వీరి బతుకులు ఛిద్రం అవుతున్నాయి. వాకలగరువులో కరకట్ట దిగువన ఫిషర్మెన్ పేటలో సుమారు వంద కుటుంబాలకుపైగా జీవిస్తున్నారు. ఏటా వరదల సమయంలో ఒడ్డు కోతకు పలు ఇళ్లనదీ గర్భంలో కలిసిపోతున్నాయి. మూడు లంక గ్రామాలకు ఆర్ అండ్ బి రహదారిలో పాశర్లపూడిలో కరకట్ట దిగువ కాజ్‌వే ఎత్తు చేస్తే వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఉండదని అంటున్నారు. 600 మీటర్ల మేర కాజ్‌వే వద్ద ఐదడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి వరద నీరు వస్తే లంక గ్రామాలు ముంపునకు గురవు తున్నాయి. రాకపోకలు నిలిచిపోతుండడంతో ఉపాధికి దూరమవుతున్నారు. ఏటా ఇదే పరిస్థితి. వరద ఉంటే ఆ రోజు పస్తులే అన్నట్టుగా వారి పరిస్థితి తయారైంది. కరకట్ట ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడిన సమయంలో మురుగు నీటిని నదిలో మళ్లించేందుకు బ్రిటిష్ వారి హయాంలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించారు. నేటికీ వీటినే వాడుతున్నారు. ప్రస్తుతం ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల సమయంలో లీకుల ద్వారా వరద పోటెత్తి పంటలకు నష్టం వాటిల్లుతోంది.కాలనీలను ముంచెత్తుతోంది. ఈ దృష్ట్యా స్లూయిజ్‌లను పటిష్ట పర్చాల్సి ఉంది. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయమూ అందక ఆయా లంక గ్రామాల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మండలంలోని కనకాయలంక, పెదలంక, బాడవ, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, అబ్బిరాజుపాలెం, గంగడపాలెం, దొడ్డిపట్ల గ్రామాల వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గతంలో వరదల సమయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు,

# టిక్కెట్ ఇవ్వకున్నా పార్టీకోసం నిలబడ్డా

విజయవాడ,టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సంచలన కామెంట్స్ చేశారు. ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు తన ఆఫీస్‌లో నిర్వహించిన ఆయన... తనకు అండగా ఉంటాలంటూ విజయవాడ ఎంపీకి రిక్వెస్ట్ చేశారు. తన మాట చెల్లుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని గట్టిగా ఎదుర్కొన్న వారిలో తాను ముందు వరసలో ఉంటానని చెప్పుకొచ్చారు బుద్దావెంకన్న. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి లేకపోవడంతో తన మాట చెల్లుబాటు కావడం లేదని అభిప్రాయపడ్డారు. నమ్ముకున్న వారికి ఏమీ చేయలేక పోతున్నానని అన్నారు. రాష్ట్రంలో సీఐల ట్రాన్సఫర్స్ విషయంలో ఎమ్మెల్యేల మాట నెగ్గిందని బుద్ద వెంకన్న ఆరోపించారు. ఎమ్మెల్యే ఎవరిని అడిగితే వారిని సీఐలుగా నియమించారని అన్నారు. ఈ విషయంలో తన మాట చెల్లుబాటు కాలేదని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు తన మాట ఎక్కడా చెల్లుబాటు కావడం లేదని తనే ఇతరులపై ఆధారపడి పనులు చేయించుకోవాల్సి వస్తుందని అన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తలు ఏం చేయలేనని క్షమించాలని వేడుకున్నారు. 2024 ఎన్నికల సందర్భంలో రక్తంతో చంద్రబాబు నాయుడు చిత్ర పటం కాళ్ళు కడిగానని వెంకన్న గుర్తు చేశారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా బాధపడలేదన్నారు. చంద్రబాబు ఇంటి మీదకు జోగి రమేష్ వెళ్తే అడ్డంగా నిలబడ్డానని ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలు అప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కష్టకాలంలో ఉన్నప్పుడు వచ్చిందెవరో చెప్పాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అనేక పోరాటాలు చేశానని తెలిపారు వెంకన్న. వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, విజయ్ సాయి రెడ్డి వ్యాఖ్యలను దీటుగా ఖండిస్తూ వచ్చానని చెప్పుకొచ్చారు. దీని వల్ల తనపై మొత్తం 37 కేసులు నమోదైనట్టు వెల్లడించారు. ఆ కేసులన్నీ టిడిపి కోసం చేసిన పోరాటంలో పెట్టినవేనన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు న్యాయం జరగలేదన్నారు. ఈ మాట ఆవేదనతోనే చెబుతున్న తప్ప వ్యతిరేకతతో కాదని తెలిపారు. గత ఎన్నికల్లో ఎంతోమంది పోరాటం చేసి, ఎదురు తిరిగి టిడిపిలో టికెట్లు పొందారని వెంకన్న వివరించారు. తనకు టికెట్ ఇవ్వకపోయినా ఏమాత్రం నిరుత్సాహ పడకుండా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశానని వెల్లడించారు. అయితే ఎమ్మెల్యే పదవి ఉంటేనే ఏమైనా మాట చెల్లుతుందని 2024 ఎన్నికల తర్వాత తెలుసుకున్నట్టు అభిప్రాయపడ్డారు. నమ్ముకున్న కార్యకర్తలకు టీటీడీ లెటర్లు కూడా ఇప్పించలేని దుస్థితిలో ఉన్నానని ఆందోళన చెందారు. 2029 ఎన్నికల్లో పోరాటం చేసి అయినా టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్టు సాధిస్తా అన్నారు బుద్ద వెంకన్న. ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానన్నారు. తాను చనిపోయే వరకు టిడిపిలోనే ఉ ంటానని స్పష్టం చేశారు. ఎంపీ కేసినేని చిన్ని మూడుసార్లు ఎంపీగా గెలవడం ఖాయమన్నారు బుద్దా. కేశినేని నాని లాగా కేశినేని చిన్ని మాటల మనిషి కాదని చేతల మనిషి అంటు కితాబు ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అనేక బాధ్యతలు కేశినేని చిన్నిపై చంద్రబాబు నాయుడు పెట్టారంటే ఆయన సమర్థత ఏమిటో అర్థమవుతుందని వివరించారు. తన ఆవేదనను కేశినేని చిన్ని టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని రిక్వస్ట్ పెఎ÷-టారు. అనంతరం మాట్లాడిన కేశినేని చిన్ని.. పొత్తుల్లో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును బిజెపికి ఇవ్వాల్సి వచ్చిందని గుర్తు చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రస్తుతం టిడిపి కార్యకర్తలు, నాయకులు ఇబ్బంది పడుతున్నారనేది నిజమేనన్నారు. ఆ విషయం నాకు తెలుసని చెప్పారు. దీన్ని అధిష్టానం దృష్టికి సాధ్యమైనంత త్వరగా తీసుకువెళ్తానన్నారు. త్వరలోనే బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాకు మంచి పదవులు వస్తాయి శుభవార్త చెప్పారు. కార్యకర్తలు నాయకులు ఏమాత్రం అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.

# దేశ ఆత్మగౌరవానికి ప్రతీక పింగళి

అమరావతి, భారత దేశ ఆత్మగౌరవానికి ప్రతీక స్వాతంత్య్ర సమరయోధులు పింగళి వెంకయ్య అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మన జాతీయ పతకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు. 'నేను సైతమంటూ 19 ఏళ్ల వయస్సు నుంచే దేశ స్వాతంత్య్ర పోరాటంలో భాగమయ్యారు. మహాత్మగాంధీతో కలిసి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్న యోదుడు. భారతీయుల స్వేచ్ఛా వాయువుల కోసం చివరి వరకూ పోరాడిన పింగళి వెంకయ్య మన రాష్ట్రానికి చెందిన మచిలీపట్నం వాస్తవ్యులు కావడం మనకెంతో గర్వకారణం. అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం మనందరి అదృష్టం. ఆ మహనీయుని ఆశయ సాధనకు అందరం పాటు పడాలి. పింగళి వెంకయ్య బాటలో నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉంది' అని మంత్రి సవిత పేర్కొన్నారు.మరోవైపు... భారత జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్మరించుకున్నారు. పింగళి వెంకయ్య అందించిన స్ఫూర్తిని జాతి మరువదన్నారు. పింగళి వెంకయ్య జయంతికి మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్య్ర ఉద్యమ కాలంలో మన దేశానికి ఒక కేతనం ఉండాలనే తపనతో వెంకయ్య మువ్వన్నెలతో పతాకాన్ని తీర్చిదిద్దారన్నారు. ఆ జెండా నాడు, నేడు, ఎన్నడూ మన కీర్తి కేతనంగా ఎగురుతూనే ఉ ంటుందన్నారు. ఆ జెండాకు సెల్యూట్ చేసిన ప్రతిసారి పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తూనే ఉంటారని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## బయటపడ్డ జగన్ పైశాచికం

అమరావతి, మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైశాచికం ఏ విధంగా ఉంటుందో తాడేపల్లి ప్యాలెస్ వద్దే మరోసారి బయటపడిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి విమర్శించారు. జగన్ అధికారంలో ఉ ండగా ప్రజావేదిక కూల్చి సమస్యలు చెప్పుకునే వేదిక లేకుండా చేశారని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి రవి, పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, అశోక్ బాబు వినతులు స్వీకరించారు.అనంతరం మీడియాతో మంత్రి రవి మాట్లాడుతూ...అధికారం పోయాక ఇంటికొచ్చిన కార్యకర్తలను హింసించి పంపుతున్నారని ఆరోపించారు. అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ తలుపులు నిరంతరం తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఉద్ఘాటించారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు నాయకులు కలిసికట్టుగా పనిచేస్తున్నారని వివరించారు. అడ్డగోలు నిబంధనలతో గత ప్రభుత్వం ఫించన్‌లు తొలగించదనే ఫిర్యాదులే ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. బలవంతపు భూ మార్పిడులు, వైసీపీ నేతలు భూ కబ్జాలు, అక్రమ కేసులపై తమ వద్దకు ప్రజలు పోటెత్తుతున్నారని మంత్రి చెప్పారు. తెలుగుదేశం శ్రేణులపై నమోదైన అక్రమ కేసులపై ఎస్పీలతో నేరుగా మాట్లాడానని చెప్పారు.

# ప్రకృతి ప్రళయం...వాయనాడ్ కొండచరియల విషాదం



హైదరాబాద్,ప్రకృతి అందాలకు పెట్టింది పేరుగా భాసిల్లే కేరళ రాష్ట్రంలో ఇప్పుడు ఆ ప్రకృతే వికృతే ప్రళయం సృష్టిస్తోంది. వాయనాడు జిల్లాలో చోటు చేసుకున్న పెను ఉత్పాతం మాటలకందని మహా విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాల వల్ల సంభవించిన వరదలకు కొండచరియలు విరిగిపడి 350 మందికి పైగా ప్రాణాలు హరిస్తే, కొన్ని వందల మంది ఆచూకీ సంఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత కూడా తెలియరావడం లేదంటే ఎంత ఘోరంగా ఉందో ఊహించుకోవచ్చు. వేలాది ఇళ్లు నేలమట్టం కాగా, శిథిలాల కింద చిక్కుకున్నవారి ఆర్తనాదాలు వినబడుతున్నాయి రక్షించేందుకు వీలులేని భయానక పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొని ఉంది.ఎన్ డిఆర్ఎఫ్ దళాలు, సైనిక బలగాలు అహోరాత్రులు శ్రమిస్తున్నా, పరిస్థితి ఒక కొలిక్కి రావడం లేదు. భారీ వర్షాల కారణంగా అర్ధరాత్రి విరిగిపడిన కొండచరియల కారణంగా మండక్కై, చురల్ మల, అట్టామల, నూల్పుజా గ్రామాలు తుడిచిపెట్టుకుపోగా, బురదలోనూ, శిథిలాల కింద చిక్కుకుని వందలమంది సజీవ సమాధి అయిపోయారు. మరికొందరి మృతదేహాలను సమీపంలోని మలప్పురం చలియార్ నదిలో తేలియాడుతుండగా కనుగొన్నారు. ప్రపంచంలోనే కొండచరియల ఉత్పాతాలు సంభవించే దేశాల జాబితాలో ఇండియాది ఐదోస్థానం. కశ్మీర్ నుంచి కేరళ వరకూ గతంలో కొండ చరియలు విరిగిపడి వందలాది మంది బలైపోయిన సంఘటనలు అనేకం. మేఘాలయ, సిక్కిం, ఉత్తరాఖండ్, కేరళ, జమ్మూకశ్మీర్, అసోం తదితర రాష్ట్రాల్లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం సర్వసాధారణంగా మారింది. పశ్చిమ కనుమలు ఆవరించి ఉన్న కేరళలోని అనేక భూభాగాలను పర్యావరణపరంగా ఎంతో సున్నితమైన ప్రాంతాలుగా పరిగణిస్తారు.ఇలాంటి చోట్ల పర్యావరణ పరిస్థితులను లోపించినప్పుడు వయనాడు సంభవించిన పెను ఉత్పాదకాల చోటుచేసుకునే ప్రమాదం ఉంటుంది. ఆగ్నేయ అరేబియా మహాసముద్ర ఇటీవలి కాలంలో వేడెక్కుతోందని, దీని వల్ల పశ్చిమ కనుమలున్న ప్రాంతంలో వాతావరణం ఏర్పడటమే వయనాడు విషాదానికి కారణమని పర్యావరణవేత్తలు అంటున్నారు. వాయనాడులో సంభవించిన తాజా విపత్తుకు ఇటీవలి కాలంలో ఉధృతమైన రబ్బర్ ప్లాంటేషన్ కూడా కారణమని శాస్త్రవేత్తల అభిప్రాయం. రబ్బరు మొక్కలకు భూక్షయాన్ని ఆపే గుణం లేదన్నది వారి వాదన. వాయనాడు చరిత్రను పరికించి చూస్తే ప్రకృతి ప్రకోపాలకు ఈ ప్రాంతం కేంద్రంగా మారిందని నమ్మకం తప్పదు. ఎత్తైన కొండలు, లోతైన లోయలు, పచ్చటి చెట్లతో నందనవనాన్ని తలపించే వాయనాడు నేడు తన సహజసిద్ధమైన రూపురేఖలను కోల్పోయింది.గత అరవయ్యేళ్లలో ఈ ప్రాంతంలో 62% పచ్చదనం హరించుకుపోయిందంటూ 2022లో వెలుగుచూసిన ఓ అధ్యయనంలో వెల్లడైంది. ఒకప్పుడు వయనాడు 85 శాతం భూభాగం ప్రాంతం. పర్యాటకాభివృద్ధి పేరుతో కొండలను తొలిచి రోడ్లను నిర్మించడం, పచ్చటి చెట్లను కొట్టివేసి భవంతులు, వంతెనలు నిర్మించడంతో ఇక్కడ పర్యావరణం పూర్తిగా దెబ్బతింది. కొండల ప్రాంతాల క్వారీలు, గ్రానైట్ తవ్వకాలు ఇటీవల కాలంలో ఊపందుకోవడం కూడా ప్రకృతి విలయలకు కేరళ కేంద్ర బిందువుగా మారడానికి ఒక కారణం. పర్యవసానంగా వాయనాడు సహా చుట్టుపక్కల జిల్లాలలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. కేరళలో ఐదేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు 400 మందికి పైగా అసువులు బాశారు. గత పదేళ్లలో కేరళ ప్రకృతి విలయానికి చిరునామాగా మారడానికి కారణం పర్యావరణ మార్పులకు దెబ్బతినడమే.ఉత్తరాఖండ్‌లోని పితోర్ గఢ్‌లో 1998లో కొండచరియలు విరిగిపడి మాల్పా అనే గ్రామం తుడిచిపెట్టుకుపోయిన ఉ దంతం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. వర్షాలు, వరదల గురించి వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం మామూలే. కానీ కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని నార్వే, హాంకాంగ్ వంటి దేశాలు అందిపుచ్చుకుని ప్రకృతి విలయాలకు కొంతవరకైనా ముకుతాడు వేయగలుగుతున్నాయి.ఈ విషయంలో ఇండియా వెనుకబడి ఉ ండటం శోచనీయం. ప్రకృతిని పట్టించుకోకుండా పర్యావరణ విధ్వంసానికి కారణమైతే ఎలాంటి పెను ప్రమాదాలు సంభవించాయో చెప్పడానికి వయనాడు ఉదంతం ఒక మచ్చుతునక. సంతోషకరమైన, ఆహ్లాదభరితమైన మానవ జీవనం కొనసాగేందుకు పర్యావరణానికి అనుగుణంగా ముఖ్యమనే పాలకులు కూడా గ్రహించాలి. అభివృద్ధి పేరుతో సహజసిద్ధమైన అడవులను నరికివేస్తూ, కొండకోనలను తొలచివేస్తూ పర్యావరణ వినాశనానికి కారణమైతే పెను ఉ త్పాతాలకు దారితీస్తుందనే పరిశీలన గ్రహించి మసలుకుంటే అందరికీ మంచిది!

### తెలంగాణలో పులవురు ఐఎఎస్‌ల బదిలీ

హైదరాబాద్,తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు.

# ఓటమి జాడల బీజేపీ దారి ఎటువైపు?

న్యూఢిల్లీ,ఇటీవల జరిగిన రెండు వరుస ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బలు తగిలాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైన ఆ పార్టీ మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వచ్చింది. అనంతరం ఏడు సాక్షిలో జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఘోర పరాభవాన్ని చవిచూసింది. మొత్తం 13 స్థానాలకు గానూ 10 చోట్ల ఆ పార్టీ ఓడిపోవడం.పార్లమెంట్ ఎన్నికల్లో 400 గెలుపొందాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, 2019లో 303 సీట్లను కూడా ఆ పార్టీ అందుకోలేకపోయింది. అంతేకాదు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన 272 స్థానాలనూ సాధించలేకపోయింది. 240 సీట్లలో మాత్రమే గెలుపొందిన కమలం పార్టీ మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వచ్చింది. మిత్రపక్షాలను కలుపుకొన్నప్పటికీ 300 దాటకపోవడం బలం.గతంలో బీజేపీ పార్లమెంటరీ పక్షనేతగా ఎన్నికయ్యాకే ఎన్డీయే పక్షనేతగా మోదీ ఎన్నికయ్యేవారు. కానీ, మొదటిసారిగా బీజేపీ పార్లమెంటరీ పక్షనేతగా కాకుండా నేరుగా ఎన్డీయే పార్లమెంటరీ పక్షనేతగా మోదీ ఎన్నికవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ వరుస పరాభవాల నేపథ్యంలో తమ అసలుసిసలు రాజకీయ ఆయుధమైన కట్టర్ హిందూత్వాన్ని తిరిగి తెరపైకి తీసుకొచ్చేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరో రెండు నెలల్లో మహారాష్ట్ర, హర్యానా, ఝార?ండ్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దాని రాజకీయ ఆవశ్యకత పార్టీకి బాగా తెలుసు.ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం పూర్తిగా అంతమైపోయిందని బీజేపీ నమ్మించజూస్తోంది. ఆ తర్వాత ఆ పార్టీ నాయకులు అనేకసార్లు ప్రచారాస్త్రంగా వాడుకున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో జమ్మూకశ్‌లో పెరుగుతున్న ఉగ్రదాదులు పార్టీకి షాకిచ్చాయి. ఈ వివాదాలకు తోడు లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ యూపీ బీజేపీలో తీవ్ర దుమారాన్ని రేపింది. ప్రభుత్వం కంటే ఆర్గనైజేషన్ పెద్దదని యూపీ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య.. సమస్యను పరిష్కరించేందుకు పార్టీ కేంద్ర నాయకత్వం ముందుకురావాలని ఒత్తిడి చేశారు. దీంతో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా యూపీ బీజేపీలో చెలరేగిన మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు.తన రాజకీయ అదృష్టాన్ని మలుపు తిప్పేందుకు తిరిగి కట్టర్ హిందూత్వ వైపు మళ్లాలని పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. అందుకు సంబంధించిన అనేక సూచనలు ప్రస్తుతం అకస్మాత్తుగా తెరపైకి వచ్చాయి. హిందూత్వ ఎజెండాకు మళ్లీ జీవం పోసేందుకు అనేక ఎత్తులు కనిపిస్తున్నాయి. మటన్, మచ్లీ, ముజ్రా, మంగళసూత్రం.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు కేటాయిస్తారని ప్రచారం చేసినప్పటికీ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోయింది. దీనితో సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ఎత్తుగడలు తప్పనిసరిగా మారాయి.'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదాన్ని పక్కనపెట్టి.. దాని స్థానంలో 'జో హమారే సాథ్, హమ్ ఉన్‌కే సాథ్' అనే కొత్త నినాదాన్ని తీసుకురావాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి ఇటీవల ప్రకటించారు. బెంగాల్‌లో 2019లో 18 ఎంపీ స్థానాలను గెల్చుకున్న బీజేపీ 2024లో 12 స్థానాలకు పడిపోయిన నేపథ్యంలో టీపీ వెనకున్న ముస్లింల ఏకీకరణే రాష్ట్రంలో తమ పార్టీ ఓటమికి కారణమైంది. మరోవైపు ముఖ్యమంత్రి హి బిశ్వ శర్మ తమ జనాభాలో వస్తున్న మార్పుల గురించి త్వరలో లేవనెత్తారు. ఆ రాష్ట్రంలో ప్రతి పదేండ్లకు ముస్లిం జనాభా 30 శాతం పెరుగుతున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం అస్సోంలో ముస్లిం జనాభా 40 శాతంగా ఉన్నదని, 2041 నాటికి అస్సోం ముస్లిం మెజారిటీ రాష్ట్రంగా మారుతుందని. జమ్మూకశ్మీర్ తర్వాత ముస్లిం జనాభా దేశంలో అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా అస్సోం అవతరిస్తుందని ఆరోపించడం ద్వారా ముస్లిం వ్యతిరేక భావనను మరింతగా రెచ్చగొట్టాలని ఆయన చూస్తున్నారు.అదేవిధంగా శ్రావణ మాసం సందర్భంగా జరిగే కన్వర్ యాత్రలో యజమానులు తమ పేర్లను ప్రదర్శించేందుకు మరో




వివాదం తెరపైకి వచ్చింది. మతపరమైన విభజనను మరింతగా పెంచేందుకు ఇది దారితీసింది. ఈ వివాదానికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ముగింపు పలికిన వెంటనే ఉత్తరాఖండ్‌లో ఇలాంటి వివాదమే తెరపైకి వచ్చింది.2023లో కర్ణాటకలో గతంలోనూ కొన్ని వరుసల ఎన్నికల్లో హిందూత్వ వ్యూహం ఫలించలేదు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ హిజాబ్‌పై నిషేధం, ముస్లింలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ల రద్దు వంటి అంశాలు ఓట్లు రాబట్టడంలో విఫలమయ్యాయి. 2023లో జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను తమవైపు తిప్పుకోవడంలో బీజేపీ సఫలమైంది. ఇప్పుడు మహారాష్ట్ర, హర్యానా వంటి ప్రదర్శనల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేకతను తిప్పికొట్టేందుకు బీజేపీకి ఉన్న ఆశ హిందూత్వ కార్డు మాత్రమే. 2019 నుంచి ప్రస్తుత మహారాష్ట్రలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీని కంగు తినిపించాయనే చెప్పాలి. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 48 స్థానాలకు గానూ 41 స్థానాలను బీజేపీ గెల్చుకోగా.. తాజా ఎన్నికల్లో ఇండియా కూటమి 30 స్థానాలను కైవసం చేసుకుంది. మహారాష్ట్రలో ఓట్ల శాతంలో వ్యత్యాసం చాలా తక్కువగా ఉన్నది. సార్వత్రిక ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి 44.92 శాతం ఓట్లు రాగా.. అధికార మహాయుతి కూటమికి 43.54 శాతం ఓట్లు పోలయ్యాయి. హిందూత్వ కార్డు గనుక పనిచేస్తే.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమిపై తమ విజయం సాధ్యమేనని బీజేపీ లెక్కలు వేసుకుంటున్నది.రాజ్ థాక్రే ప్రాజెక్ట్‌ని మహారాష్ట్ర నవనిర్మాణ సేన 288 స్థానాలకు గానూ 250 చోట్ల పోటీ చేయడానికి యోచిస్తున్నట్టు సమాచారం. అదే గనుక జరిగితే ఎన్డీయే ఓట్లపై నేరుగా ప్రభావం పడుతుంది. ఈ పరిస్థితుల్లో హిందూత్వ కార్డును ఉపయోగించడం ద్వారా మాత్రమే రాజ్ థాక్రే పార్టీని సమర్థంగా ఎదుర్కోగలమని బీజేపీ కోరుతోంది. హర్యానాలో గత పదేండ్లుగా అధికారాన్ని అనుభవిస్తున్న బీజేపీ ఆ రాష్ట్రంలో బలహీనంగా ఉన్నది. ఆ రాష్ట్రంలో బీజేపీ ఆధారపడేది కూడా హిందూత్వ కార్డు మీదనే.హిందూత్వ ఒక్కటే అధికార పార్టీ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపగలదని బీజేపీ నేతలు. అంతేకాదు, హిందూత్వ మాత్రమే బీజేపీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని తీసుకురావడంతో పాటు ఓటు బ్యాంకును ఏకీకృతం చేస్తుందని వారు నమ్ముతున్నారు. కులగణనతో పాటు దళితులు, ఆదివాసీలు, ఓబీసీలకు రిజర్వేషన్ల పెంపు తదితర హిందువుల మధ్య చీలికలను సృష్టించే ప్రతిపక్ష నేత రాహుల్ ఎత్తుగడలను హిందూత్వ ద్వారా సమర్థంగా ఎదుర్కోగలమనేది వారి విశ్వాసం.వివిధ కులాలు, వర్గాలను ఏకం చేసే శక్తి హిందూత్వకు ఉందని, గత పదేండ్లుగా చేసినట్టుగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడానికి హిందూత్వానికి సాయపడుతుందని బీజేపీ అంచనా వేస్తున్నది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికలను ఆ పార్టీ ఎలా ఎదుర్కొంటుందన్నది ఆసక్తికరం. మళ్లీ కట్టర్ హిందూత్వ వైపు మళ్లుతుందా, లేదా? అనేది కాలమే చెప్పాలి. అయితే జార?ండ్‌లో గెలవడంతో పాటు మహారాష్ట్ర, హర్యానాల్లో తిరిగి అధికారాన్ని నిలుపుకోవాలంటే మాత్రం హిందూత్వ మాత్రమే బీజేపీకి కనిపించే ఏకైక మార్గం.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

టెల్‌అవీవ్, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు మన రాయబార కార్యాలయం తాజా అడ్వైజరీ జారీ చేసింది. అప్రమత్తంగా ఉంటూ భద్రతా నియమాలను పాటించాలని సూచించింది. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండి. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండండి. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నాం అని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇంగ్లిష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా గత మంగళవారం ఇరాన్‌లో హత్యకు గురికావడం, మరోవైపు హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఇక, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతిచెందినట్లు వెల్లడైంది. ఈ వరుస పరిణమాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

శ్రీశైలం, శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

# వేడెక్కిన విశాఖ తీరం..

అమరావతి,:మొన్నటి ఎన్నికల ఫలితాలతో నిరాశా నిస్పృహలతో..పీకల్లోతు కష్టాలలో పాతుకుపోయిన వైసీపీ కాస్త పుంజుకోవడానికి ఓ ఛాన్స్ వచ్చింది. వచ్చే ఎన్నికలలో పార్టీని బలోపేతం చేసేందుకు,మళ్లీ పోయిన ప్రతిష్ఠ రాబట్టుకోవడానికి వైఎస్ జగన్ సాయశక్తులా కృషిచేస్తున్నారు. తాము ఇంకా ప్రజలతోనే ఉన్నామని నిరూపించుకునేందుకు..అవసరమైతే ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు సైతం వెనకాడకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రూపంలో వైసీపీకి మంచి అవకాశం వచ్చింది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెల 30న జరగనుంది. ఆగస్టు 13న నామినేషన్ల స్వీకరణకు తుది గడువు. సెప్టెంబర్ 3న కౌంటింగ్ అదే రోజు ఫలితాల వెల్లడి ఉండనుంది. ఇప్పటికే వైఎస్ జగన్ వ్యాహాత్మకంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యన్నారాయణ పేరును ప్రకటించారు. ముందుగా మాజీ మంత్రి అమర్ నాథ్ ను అనుకున్నప్పటికీ బాగా ఆలోచించి బొత్స పేరును ఖరారు చేశారు.

బొత్సకు పోటీ ఎవరు?

ఎన్టీయే కూటమి తమ అభ్యర్థి కోసం కసరత్తు ముమ్మరం చేస్తోంది. వైసీపీ అభ్యర్థి గా సీనియర్ నేత బొత్స సత్యన్నారాయణను ఈ ఎన్నికలలో ధీటుగా ఎదుర్కొనే నేత ఎవరు ? కూటమిలో అంత సత్తా ఉన్నఅభ్యర్థి ఎవరు అని తర్జనభర్జన పడుతున్నారు. అయితే కూటమి తరపున పోటీ చేసేందుకు చాలా మందే ఉన్నా.. బరిలో ముగ్గురు నిలిచారు. వారిలో ఎవరిని ఎంపిక చేయనున్నారో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక తమ లీడర్లు ఎవరిని ఎంపిక చేస్తారా అని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

గండి బాబ్జీ పేరు దాదాపు ఖరారు?

విశాఖ పట్నం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్న గండి బాబ్జీ పేరు దాదాపు ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే టీడీపీ తరపున గత అసెంబ్లీ ఎన్నికలలో టిక్కెట్ ఆశించి భంగపడ్డారు గండి బాబ్జీ. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీటు ఇస్తామని చంద్రబాబు నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నట్లు సమాచారం. స్థానికంగానూ గండి బాబ్జీకి మంచి పేరు ఉంది. వైసీపీ నేత బొత్సను ధీటుగా ఎదుర్కొనే సత్తా ఉన్న నేతగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ రేసులో కూటమి నుంచి సీతంరాజు సుధాకర్, అనకాపల్లి టీడీపీ నేత షీలా గోవింద్, మైనారిటీ నేత నజీర్, సీనియర్ నేత దాడి వీరభద్రరావులు సైతం ఎమ్మెల్సీ

# ఎగుమతుల్లోనూ తెలంగాణ 'టాప్'..




హైదరాబాద్, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు గమ్యస్థానంగా ఎదిగిన తెలంగాణ రాష్ట్రం,, ఎగుమతుల్లోనూ తనదైన ముద్ర వేసింది. దేశ రాజధానిగా పేరుగాంచిన హైదరాబాద్ తన పూర్వవైభవాన్ని కొనసాగిస్తూ నిరుడు కూడా భారీగా ఎగుమతులు చేసింది. కేసీఆర్ ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాలతో ఎంపిక అభివృద్ధి చెందిన ఔషధ రంగం, మొత్తం ఎగుమతుల్లో 32 శాతంతో అన్నింటికన్నా ముందున్నట్టు ఆర్థిక సర్వే. రాష్ట్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న టాప్-10 దేశాల్లో అమెరికా, రష్యా, యూకే, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలు ఉన్నాయి. రాష్ట్రం నుంచి ఎగుమతుల్లో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఆదాయం, ఉద్యోగావకాశాలు, పెట్టుబడులు వాటికోసం ఎగుమతుల రంగం ఎంతో ప్రధానమైనది.

అద్భుతమైన కూల్ గాడ్జెట్‌లు

2023-24లో సరుకులకు సంబంధించిన ఎగుమతులు రూ. 1,16,182 కోట్లు ఉండగా, ఇందులో అత్యధికంగా రూ. 36,893 కోట్ల విలువైన మందులు (32 శాతం) ఎగుమతయ్యాయి. ఫార్మా తరువాత అత్యధికంగా ఎగుమతి అయిన సరుకుల్లో ఆర్గానిక్ కెమికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ విడిభాగాలు, విద్యుత్తు యంత్రాలు, న్యూక్లియర్ రియాక్టర్లు, నిల్వలు, మెకానికల్ వస్తువులు ఉన్నాయి. పంపిన సరుకులను దిగుమతి చేసుకున్న దేశాల్లో 28.16 శాతంతో అమెరికా ప్రథమస్థానంలో నిలిచింది. 6.9 శాతంతో యూఏఈ, 5.2 శాతంతో చైనా ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. జిల్లాల విషయానికొస్తే 29 శాతంతో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 2023-24లో రూ. 34,249కోట్ల విలువైన సరుకులు ఎగుమతి అయ్యాయి. రూ. 22 శాతం(రూ. 25,444కోట్లు)తో మేడ్చల్ మల్కాజిగిరి, 19 శాతం(రూ. 21,939కోట్లు)తో సంగారెడ్డి, 17 శాతం(రూ. 19,435కోట్లు)తో హైదరాబాద్‌లో వరుసగా స్థానాల్లో నిలిచాయి.


బయో ఫార్మాకు బీఆర్ఎస్ సర్కారు పెద్దపీట

దేశంలో ఉత్పత్తి అవుతున్న ఫార్మా ఉత్పత్తుల్లో మూడింట ఒక వంతు.. ఎగుమతి ఫార్మా ఉత్పత్తులో ఐదింట ఒక వంతు తెలంగాణ నుంచి తయారవుతోంది. దీనినిబట్టి రాష్ట్ర ఎగుమతుల్లో ఫార్మా రంగం ఎంతో కీలకమైనదో అర్థం చేసుకోవచ్చు. దేశంలోనే అతిపెద్ద ఆర్అండ్‌డీ క్లాస్టర్‌గా పేరుగాంచిన జీనోమ్ వ్యాలీ నుంచే కోవిడ్ వ్యాక్సిన్‌లు ప్రపంచానికి సరఫరా అయ్యాయి. ఇక్కడ భారత్ బయోటెక్, బయోలాజికల్ ఈ కంపెనీలు వ్యాక్సిన్‌లు ఉత్పత్తి చేశాయి. ఇక్కడ 200కుపైగా బయోటెక్ కంపెనీలు ఉండగా, వ్యాక్సిన్ తయారుచేసే ఐదు ప్రధాన కంపెనీల్లో నాలుగు ఇక్కడే ఉండటం మరో విశేషం. జీనోమ్ వ్యాలీలో బయోఫార్మా హబ్(బీ-హబ్) ఏర్పాటు మరో కీలకాంశంగా చెప్పుకోవచ్చు. ప్రముఖ లైఫ్ సైన్సెస్ కంపెనీ అయిన సైటివా భాగస్వామ్యంతో ఇక్కడ బయో ఫార్మా రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. లైఫ్ సైన్సెస్ రంగానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2,000కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2ను కూడా ప్రారంభించింది. దీనితో మరిన్ని ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

సేవా రంగంలోనూ మిన్న

సేవారంగం విషయానికొస్తే.. 2022-23, 2023-24లో సగటు వృద్ధిరేటు కన్నా తెలంగాణ రాష్ట్రం ఎంతో ముందుంది. దేశ వృద్ధి రేటు 9.5 శాతం కాగా, తెలంగాణ వృద్ధిరేటు 14.6 శాతంగా ఉంది. స్థూల రాష్ట్ర విలువ జోడింపు(జీఎస్‌వీఏ)లో సేవారంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, టూరిజం తదితర రంగాలు ఆధునిక సాంకేతికత, డిజిటలైజేషన్, పెరిగిన గ్లోబల్ కనెక్టివిటీ తదితర అంశాల ఆధారంగా గణనీయ వృద్ధిని నమోదు చేశాయి. 2023-24లో సేవారంగం రాష్ట్ర జీఎస్‌డీపీలో 65.70 శాతం(రూ. 8,80,569 కోట్లు) తోడ్పాటును అందించింది. రాష్ట్ర ఆర్థికరంగంలో సేవల రంగం ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. 2022-23, 2023-24లో ట్రేడ్, రిపేర్, హోటల్స్, రెస్టారెంట్లు తదితర రంగాలు 20.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అలాగే, రవాణా, స్టోరేజ్, కమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ తదితర రంగాలు 15 శాతం వృద్ధిని సాధించాయి.

# నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపు



అమరావతి : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉండి నామినేటెడ్ పదవుల కోసం టిడిపి కూటమి నేతలు ఉన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా.. ఇప్పటికీ ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదు. రేపోమాపో అంటూ సాగదీయడంతో కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల కోసం చూస్తున్న ఆశావహులు తమ బయోడేటాను పార్టీ ఆవిష్కరణ ప్రోగ్రామ్‌లు కమిటీకి అందించాలని టిడిపి అధిష్టానం నెలన్నర క్రితం ఆ పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రోగ్రామ్స్ కమిటీ నాయకుల నుంచి బయోడేటా, దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రోగ్రామ్స్ కమిటీకి వచ్చిన బయోడేటాల పరిశీలన కార్యక్రమం టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోనే జరుగుతోంది. దీంతో ఎవరికి ఏ పదవి వస్తుంది? ఎప్పుడు భర్తీ చేస్తారనే అంశం మిగిలిన నేతలకు తెలియడం లేదు. నామినేటెడ్ పోస్టుల ఖాళీల వివరాల సాధారణ పరిపాలనశాఖ అన్ని శాఖల నుంచి సమాచారం జులై మొదటి వారంలో తెప్పించుకుంది. రాష్ట్రంలో పోలీస్ శాఖలోని డిఎస్‌పి, సిఐలతోపాటు ఇతర శాఖల్లో కూడా అధికారుల బదిలీలు జరుగుతున్నాయి. ఈ పోస్టులు ఎమ్మెల్యేల ఇష్ట ప్రకారమే జరుగుతున్నాయని, పదవి లేకపోవడంతో తమకు ఏమీ చేయలేకపోతున్నామని శనివారం టిడిపి నేత బుద్దా వెంకను బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. బుద్దా వెంకను వంటి నేతలు పార్టీలో మరికొందరు ఉన్నారని, అయితే వారు బయటపడటం లేదనే చర్చ టిడిపిలో నడుస్తోంది.

గ్రీవెన్స్‌లో అధికులు ఆశావహులే!

టిడిపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, పార్టీ నేతలు గ్రీవెన్స్ కార్యక్రమంలో నామినేటెడ్ ఆశావహుల వద్ద ఎక్కువగా ఉంటున్నాయనే చర్చ టిడిపిలో జరుగుతోంది. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తలు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావేదిక పేరుతో ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమస్యలు చెప్పుకునేందుకు ఎంతమంది వస్తున్నారో అంతే సంఖ్యలో పదవుల కోసమూ వస్తున్నారు. దీనితో గ్రీవెన్స్ కోసం వస్తాను వారితో పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోతుందని నేతలు పేర్కొన్నారు. ప్రతి శనివారం ముఖ్యమంత్రి వచ్చే సమయంలో వస్తున్న ప్రజలను భద్రతా సిబ్బంది నియంత్రించలేకపోతోంది. ముఖ్యమంత్రి కూడా గంటల తరబడి నిలబడే వారి నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ జరిగితే పార్టీ కార్యాలయానికి వచ్చే నేతలు, ప్రజలు తగ్గుతారని నేతలు.

సీనియర్ చూపు 'నామినేటెడ్' వైపే..

టిడిపిలో సీనియర్ నేతలు సైతం కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను ఆశిస్తున్నారు. ఎన్నికల సమయంలో పొత్తులో భాగంగా టికెట్లు త్యాగం చేసిన నేతలు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల కోసం సీటు త్యాగం చేసిన నేతలు ఈ సమావేశంలో ఉన్నారు. సాధారణంగా వీరు ఎమ్మెల్సీ, రాజ్యసభ వంటి పదవులు ఆశిస్తారు. ఈ రెండు కూడా రెండేళ్ల వరకు భర్తీ అయ్యే అవకాశం లేదు. శాసనమండలిలో వచ్చే ఏడాది కేవలం నాలుగు స్థానాలు మాత్రమే ఖాళీ కానున్నాయి. వీటిలో టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడుతోపాటు చిక్కాల రామచంద్రరావు, బిటి నాయుడు, పి అశోక్ బాబు ఉన్నారు. 2027లో భారీ సంఖ్యలో భర్తీ కానునాయి. రాజ్యసభ స్థానాలు 2026లో నాలుగు ఖాళీ కానున్నాయి. పదవులు లేకుండా అప్పటి వరకు ఉన్న నేతలు చాలా కష్టంగా ఉన్నారు. కావున ముందు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి తీసుకుని ఆ తర్వాత ఎమ్మెల్సీ అడగాలని కోరారు.

కూటమిలో పార్టీలకు పంపకాలు ఫార్ములా..!

టిడిపిలో నామినేటెడ్ పదవుల కూటమి పంపకాలు కొలిక్కొచ్చినట్లు సమాచారం. టిడిపి గెలిచిన నియోజకవర్గాల్లో ఆ పార్టీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, బిజెపికి 10 శాతం చొప్పున పదవులు పంపకాలు చేయాలని మూడు పార్టీల నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. జనసేన గెలిచిన నియోజకవర్గాల్లో జనసేనకు 60 శాతం, టిడిపికి 30 శాతం, బిజెపికి 10 శాతం చొప్పున, బిజెపి గెలిచిన నియోజకవర్గాల్లో బిజెపికి 60 శాతం, టిడిపికి 30 శాతం, జనసేనకు 10 శాతం పంపకాలు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# ఇంతకీ ఆ 1000 మంది ఏమయ్యారు?



కేరళ:కేరళలో భారీ వర్షాలతో వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించిన ఘటనలో గ్రామాలకు గ్రామాలే కనుమరుగయ్యాయి. ఈ విపత్తులో ఇప్పటి వరకూ 320 మందికి పైగా చనిపోగా%ా% 200 మందికి పైగా గాయపడ్డారు. సైన్యం సుమారు 1,000 మందికి పైగా రక్షించగా%ా% మరో 220 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. మరో పక్క వయనాడ్‌లోని చూరాల్‌మలైలో 1000 మంది అసలు ఎక్కడున్నారో తెలియదని అక్కడున్న రెస్క్యూ సిబ్బంది చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం 3000 మందిలో దాదాపు 1000 మంది మాత్రమే తప్పించుకున్నారు. మొత్తం ఓటర్ల సంఖ్య 2400 మంది . పిల్లలు అందరు కలిపి దాదాపు 3000 మంది ఉన్నారు. మిగతా వాళ్లు అసలు బ్రతికే ఉన్నారా? లేదా అనేది తెలిడం లేదు అని వారు వివరించారు. శిథిలాల కింద ఉన్న శవాలను వెలికితీస్తున్నామని.. మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికీ కూలిపోయిన భవనాలు, శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం ఆర్మీ సహా రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నారు. మృత్యుంజయులను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత రాడార్ ను ఉపయోగించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం నిరంతరం అన్వేషణ చేస్తూనే ఉన్నారు. 40 బృందాలు చూరల్‌మల ప్రాంతాన్ని ఆరు జోన్‌లుగా విభజించి గాలింపు చర్యలు ప్రారంభించాయి. చలి యార్ నది (వయనాడ్ కొండచరియలు విరిగిపడటం)కి 40 కిలోమీటర్ల పరిధిలో ని మొత్తం 8 పోలీస్ స్టేషన్ల సరిహద్దుల్లో వీటిని నిర్వహిస్తున్నారు. ప్రతి బృందంలో ముగ్గురు స్థానికులు, ఒక అటవీ శాఖ ఉద్యోగి ఉన్నారు. కోస్ట్ గార్డ్, ఫారెస్ట్ , నేవీ బృందాలు కూడా సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్నాయి. పోలీసులు, వాలంటీర్లు కూడా బాధితుల కోసం చలియార్ ఒడ్డున కూడా వెదుకుతున్నారు. చూరల్‌మల దగ్గర జరగుతున్న గాలింపుల్లో పడవెట్టికున్నులోని ఒక ఇంట్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు గాయాలతో సజీవంగా కనిపిం చారు. ఇద్దరు పురుషులు, ఒక మహిళతో పాటు ఒక యువతి ఉందని .. యువతి కాలికి గాయమైందని సైన్యం వెల్లడించింది. వైద్యసేవల నిమిత్తం ఈ బాధిత కుటుంబాన్ని విమానంలో ఆస్పత్రికి తరలించేందుకు సైన్యం ఏర్పాట్లు చేస్తోంది.

డ్రోన్, రాడార్‌తో గాలింపు

మండక్కై, చూరాల్‌మల, అత్తమాల, నూల్పుజ ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు. 190 అడుగుల పొడవున్న బెయిలీ వంతెనను సైన్యం వేగంగా పూర్తి చేసింది. దీనితో రెస్క్యూ కార్యకలాపాలు ఊపందుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ వంతెన మీదుగా ఎక్స్‌కవేటర్‌లతో సహా భారీ యంత్రాలను, అంబులెన్స్‌లను కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలకు తరలించడానికి వీలు కానుందని తెలిపారు మట్టిదిబ్బల్లో ఉన్న మృతదేహాలను గుర్తించేందుకు దిల్లీ నుంచి డ్రోన్ ఆధారిత రాడార్?ను శనివారం తీసుకురానున్నట్లు రాష్ట్ర మంత్రి కె రాజన్ తెలిపారు. ప్రస్తుతం ఆరు పోలీసు శునకాలు సెర్చ్ ఆపరేషన్?లో ఉన్నాయని, మరో నాలుగింటిని తమిళనాడు నుంచి వయనాడుకు తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 279 శవపరీక్షలు పూర్తి చేసినట్లు వైద్య బృందాలు వెల్లడించాయి. ఈ ఘటనలో 200మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు.కేరళ భారీ వర్షాలకు సంబంధించి సాధారణ హెచ్చరికలను ముందుగానే జారీ చేశామని భారత వాతావరణశాఖ (ఐఎండీ) చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. జులై 30వ తేదీ ఉదయమే రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశామని పేర్కొన్నారు. అదే రోజు తెల్లవారుజామునే కొండచరియలు విరిగిపడ్డాయి.వయనాడ్ ప్రమాద మృతులకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. జిల్ బైడెన్‌తోపాటు తాను మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారతీయులకు తమ అండ ఉంటుందని చెప్పారు.

# సగానికి సగం లేచి పోవాల్సిందే...జగన్ మార్క్ షాక్ ?



అమరావతి,ఏపీలో వైసీపీ ఘోరాతి ఘోరంగా ఓటమి పాలు అయింది. వైసీపీ ఘన విజయం ఘోర ఓటమి అయిదేళ్ల పాలన పూర్తిగా సంక్షేమం మీదనే ఆధారపడి అభివృద్ధిని వదిలేయడం ఇవన్నీ కూడా దేశ రాజకీయాల్లో కేసు స్టడీగానే ఉంటాయని అంటున్నారు.వైసీపీకి భారీ ఓటమి పలకరించి ఆగస్టు 4కి సరిగ్గా రెండు నెలలు అయింది. వైసీపీ ఈ మధ్యలో ఏమి చేసింది అధినాయకత్వం ఏ విధంగా ముందుకు రావాలని చూస్తోంది అన్నది ఎపుడూ చర్చగానే ఉంటోంది. వైసీపీ పడి లేచిన కడలి తరంగం ఒకనాడు. ఇపుడు లేచి పాతాళానికి పడిపోయిన విషాదంగా మారింది.వైసీపీని మళ్ళీ పట్టాలెక్కించేందుకు గాడిన పెట్టేందుకు ఏమి చేయాలన్నది ఆ పార్టీ ఆలోచిస్తోందా అన్నది కూడా అందరిలో ఆసక్తిని పెంచుతోంది. గెలుపు లో కాదు ఓటమి లోనే సత్తువ తెలిసేది అని అంటారు. అందువల్ల వైసీపీ ఈ డిజాస్టర్ నుంచి తిరిగి లేచి కోలుకుంటుందా అన్న చర్చ అయితే తీవ్ర స్థాయిలో పార్టీ లోపలా బయటా సాగుతోంది.మరో వైపు చూస్తే వైసీపీ అధినాయకత్వం కూడా తన తీరుని మార్చుకుంటోంది అని వార్తలు వస్తున్నాయి. కోటరీని పక్కన పెట్టి నేరుగా క్యాడర్ తో లీడర్లతో చర్చలు జరిపి వారి మనసు ఎరిగి నిర్ణయాలు తీసుకోవాలని కూడా ఆలోచితోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే వైసీపీ ఇటీవల ఎన్నికల్లో ఎన్నో ప్రయోగాలు చేసింది. అవి కాస్తా ఘోరంగా వికటించాయి.పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న ప్లేస్ లో ఏకంగా ఎనభై మంది దాకా మార్చేశారు. జంబ్లింగ్ విధానంలో వారిని వీరుగా చేశారు. ఇలా ఎంత మార్చినా కూడా వైసీపీకి ఘోరా పరాభవం మాత్రం తప్పలేదు. మరో వైపు చూస్తే ఇపుడు పార్టీ మీద పూర్తిగా ఫోకస్ పెట్టాల్సిన సమయం అని అంటున్నారు.వైసీపీ జిల్లా కమిటీలు పెద్దగా యాక్టివ్ గా లేవు. వాటికి కార్యవర్గాలు ఉన్నాయో లేవో ఉంటే పనిచేస్తున్నాయో లేవో కూడా తెలియదు. మొత్తం 26 జిల్లాలలోనూ పార్టీ కమిటీలను పూర్తి స్థాయిలో పునర్ నిర్మించాలని వైసీపీ అధినాయకత్వం ఆలోచన చేస్తోంది అని అంటున్నారు.అందులో సగానికి సగం అంటే 12 జిల్లాలలో కార్యవర్గాలను మార్చేసి కొత్త వారిని నియమిస్తారని అంటున్నారు. అంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన అన్న మాట. ఎక్కడ ఎవరిని నియమించాలో కూడా జగన్ ఆయా జిల్లాల పార్టీ నేతలు కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయిస్తారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే పార్టీలో టోటల్ గా టాప్ టూ బాటం ప్రక్షాళన దిశగా అధినాయకత్వం కదులుతోందని అంటున్నారు. పార్టీలో చురుకైన వారు సమర్ధులు గట్టి నేతలను తీసుకుని వారికే జిల్లా పగ్గాలు అప్పగిస్తారు అని అంటున్నారు. అలాగే రాష్ట్ర స్థాయి దాకా పార్టీలో మార్పులు భారీ ఎత్తున ఉంటాయని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక వైసీపీకి కొత్త రూపు తీసుకుని రావాలని జగన్ చూస్తున్నారు అని అంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో పనిచేయని వారు సీనియర్లు ఎవరైనా ఉంటే వారికి భారీ షాకులు తప్పవని అంటున్నారు. అలాంటి వారిని పూర్తిగా సైడ్ చేయాలని జగన్ చూస్తున్నారు అని అంటున్నారు. 2026 ప్రారంభంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు రానున్నయి. అంటే గట్టిగా ఏణ్ణర్థం సమయం ఉంది. ఇప్పటి నుంచి పార్టీని రెడీ చేస్తేనే తప్ప లోకల్ బాడీ ఎన్నికలకు పార్టీ తయారు కాదు అన్న ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. ఇక జగన్ జిల్లా పర్యటనలు చేయడం పార్టీ పరిస్థితులను స్వయంగా అధ్యయనం చేయడం అటు క్యాడర్ తో పాటు ఇటు ప్రజలతో మమేకం కావడం వంటి యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసి పెట్టుకున్నారు అని అంటున్నారు. మొత్తానికి వైసీపీలో భారీ మార్పులు ఎవరికి ఎసరు పెడతారో చూడాల్సిందే అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో వైసీపీ ప్రక్షాళన కార్యక్రమం పార్టీని ఏ దిశకు చేరుస్తాయో వెయిట్ అండ్ సీ.

# బీజేపీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణ...



అమరావతి, ఏపీ బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి వైసీపీ అధినేత జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ ఒక్కరే రూ. 2 లక్షల కోట్లు దోచేశారని ఆరోపించారు. అంతే కాకుండా వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ. 5 లక్షల కోట్లు స్వాహా చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా వైసీపీ చేసిన అక్రమాలు, కబ్జాలు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. వాటి గురించి ప్రజలను మరల్చేందుకు వైసీపీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి సున్నా అని ఎద్దేవా చేశారు. త్వరలోనే వైసీపీ కూడా అదే పరిస్థితికి వస్తుందని విమర్శించారు. మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి సహా వైసీపీకి చెందిన నేతలు అనేక మంది వైసీపీ నేతలంతా జైలుకు వెళ్లడం ఖాయం అని హెచ్చరించారు. దస్త్రాల దహనం, కాలువలో పారేయడం వంటి చర్యలకు వైసీపీ నేతలు పాల్పడ్డారని అన్నారు.జగన్ పాలనలో జరిగిన మద్యం విక్రయాల్లోనే భారీ కుంభకోణం బయటపడుతుందని తెలిపారు. అంతే కాకుండా వైసీపీకి రాజకీయాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే భయంతోనే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో కబ్జాలు, తప్పులు జరగని ప్రాంతం లేదని విమర్శించారు.

## రౌడీ మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అమరావతి,నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి ఆరు నెలలైనా సమయం ఇవ్వాలని... అయితే ఆ సమయం ఇవ్వకుండా కల్కి సినిమాలో కమాండర్ చేసినట్టు వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాంప్లెక్స్‌లో కూర్చుని ఆ కుట్రలు చేస్తోంది సజ్జల రామకృష్ణారెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రౌడీలను అక్కడికి పిలిచి అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో నూతన ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ రౌడీలపైన ప్రభుత్వం కన్నేసి ఉంచాలన్నారు. గతంలో ఎక్కడ శవం దొరికిన అది మాదే అని పరామర్శకు వెళ్లేవారు ఇప్పుడు ఎక్కడ మర్డర్ జరిగిన దానికికారణం టీడీపీ అంటూ వారిపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మద్యం అమ్మకాల్లో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి... కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలు



హైదరాబాద్,రాష్ట్రంలో ఉగ్రకుట్రలపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర నిఘా(ఐబి) వర్గాలు ముందస్తు హెచ్చరికలు చేశాయి. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు దేశ వ్యాప్తంగా ఉగ్ర ప్రభావిత రాష్ట్రాలకు ముందస్తు హెచ్చరికలు చేశాయి. ఇందులో భాగంగా ఉగ్రవాద ప్రభావిత రాష్ట్ర పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంటెలిజెన్స్ బ్యూరో పలు సూచనలు చేసింది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు, ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమైయ్యాయి. ముఖ్యంగా రాష్ట్ర పోలీసులు, ఎన్ఐఎ వర్గాలు ఉగ్రమూలాలపై ప్రత్యేక నిఘా సారిస్తున్నారు. కేంద్ర హెచ్చరికలతో రాష్ట్రంలో పంద్రాగస్టు వేడుకలను భారీ భద్రత నడుమ నిర్వహించనున్నారు.

రద్దీ ప్రదేశాల్లో నిఘా..

కేంద్ర నిఘా వర్గాల ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, వీవీఐపీలు ఉండే ప్రదేశాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా సారిస్తున్నారు. ఈక్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో నిఘా అధికం చేశారు. ఇక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బెలూన్లు, డ్రోన్లు ఎగురవేయకుండా నిషేధం విధించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో భద్రతను కట్టుదిట్టం చేశారు.

స్పెషల్ డ్రైవ్..

నెల 15 స్వాతంత్ర్య దినోత్సవాల వేడుకలలో ఉగ్ర కుట్ర జరిగే అవకాశం ఉందన్న అనుమానంలో భాగంగా దేశంలోని కేరళ, బెంగళూరు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎన్ఐఎ అధికారులు వివరిస్తున్నారు, నగరంలో ఐసిస్ కార్యకలాపాలు రహస్యంగా జరుగుతున్నాయన్న సమాచారం అందుకున్న ఎన్ఐఏ సైతం తనదైన శైలిలో రాష్ట్రంలోని అనుమానితులపై నిఘా సారిస్తున్నారు.

## బిందు సేద్యం రాయితీలు అందించండి

అమరావతి,రాష్ట్ర రైతుల కోసం వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు తక్షణమే రాయితీపై బిందు సేద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో రాయితీపై బిందు సేద్యం అమలుపై అధికారులతో మంత్రి అచ్చెన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో తక్షణమే రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యమైందన్నారు. దేశంలో ముందున్న రాష్ట్రాన్ని దేశంలోనే చివరి స్థానంలోకి జగన్ ప్రభుత్వం తీసుకెళ్లిందని విమర్శలు గుప్పించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com